సాక్షి నంద్యాల

శుక్రవారం : 10 : నవంబర్ : 2023



వంట పాత్రల విరాళం

శ్రీశైలంటెంపుల్: ఆగమ పాఠశాలకు గురువారం బళ్లారి జిల్లా యర్రంగలిగికి చెందిన మల్లికార్జున భజన సంఘ్ సభ్యులు రూ. లక్షల విలువైన వంట పాత్రలను విరాళంగా అందజేశారు.



పేదలకు సత్వర న్యాయం

లోక్ అదాలత్ చట్టంతో పేదలకు సత్వర న్యాయం అందుతోందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.శ్రీనివాసరావు తెలిపారు.

2లో ▶



గ్రంథాలయ వారోత్సవాలు

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ తెలిపారు.

2లో ▶

న్యూస్‌రీల్

అతివేగం ప్రమాదకరం



ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న జడ్జి ఆదినారాయణ

నంద్యాల(వ్యవసాయం): అతి వేగం అనర్థదాయకమని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల లీగల్‌సెల్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు న్యాయ సేవలపైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ఆదినారాయణ మాట్లాడుతూ ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్‌లు అందరూ కలిగి ఉండాలన్నారు. అతివేగం పనికిరాదని, ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. సివిల్, క్రిమినల్, తదితర న్యాయ పరమైన విషయాల్లో ఉచిత న్యాయ సేవలు అందజేయబడుతాయన్నారు. మండల లీగల్ సర్వీసెస్ యొక్క లక్ష్యాల గురించి చట్టపరమైన అవగాహనలు ఆటోడ్రైవర్లకు కల్పించారు. కార్యక్రమంలో పీపీ శ్రీనివాసులు, లీగల్‌సెల్ సిబ్బంది రామచంద్రారెడ్డి, భాస్కర్, ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు బలరాం పాల్గొన్నారు.

నేడు మిడుతూరులో జగనన్నకు చెబుదాం - స్పందన

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్

నంద్యాల: మండల కేంద్రం మిడుతూరు వెలుగు ఐకేపీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో ఖాళీగా ఉన్న కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ (సీఎంఓ) సెక్టోరల్-1 పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని డీఈఓ సుధాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అనుసరించి పనిచేయుటకు 2023 అక్టోబర్ 10వ తేదీ నాటికి 50 సంవత్సరాల్లోపు వయస్సు కలిగిన పాఠశాల సబ్జెక్టులు కలిగిన గజిటెడ్ హెచ్ఎం (గ్రేడ్-2) వారు అర్హులన్నారు. నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న వారు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నుంచి దరఖాస్తులు తీసుకోవాలన్నారు. దరఖాస్తులను ఈనెల 10వ తేదీ నుంచి 20వ తేదీన సమగ్ర శిక్ష కార్యక్రమంలో అన్ని సర్టిఫికెట్ల జిరాక్స్‌లతో అందజేయాలన్నారు.

రేపు జాతీయ విద్యా దినోత్సవం

నంద్యాల(అర్బన్): తొలి కేంద్ర విద్యా శాఖా మంత్రి, భారతరత్న డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని శనివారం జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారిణి సయాద సబిహా పర్వీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ అధ్యక్షతన స్థానిక వైఎస్సార్ సెంటినరీ హాల్‌లో శనివారం ఉదయం 10 గంటలకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కార్యక్రమంలో ఎంపీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

19 మండలాల్లో వర్షం



కృష్ణగిరి మండలం కంబాలపాడు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున వాగు

కర్నూలు(అగ్రికల్చర్): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం సాయంత్రం నుంచి గురువారం ఉదయం వరకు 19 మండలాల్లో వర్షం కురిసింది. మంత్రాలయంలో 71.6, పత్తికొండలో 35.4, నందవరంలో 31.4, కృష్ణగిరిలో 28.6, గోనెగండ్లలో 24.6, పెద్దకడుబూరులో 23.4, మద్దికెరలో 19.8, ఆలూరులో 16.2, చిప్పగిరిలో 15.0, హొళగుందలో 13.4, సి.బెళగల్‌లో 11.8, ఎమ్మిగనూరులో 10.6 మి.మీ. ప్రకారం వర్షపాతం నమోదైంది. వర్షాలు పడుతుండటంతో వివిధ మండలాల్లో రబీ పంటల సాగు చురుగ్గా సాగుతోంది. నవంబరు నెల సాధారణ వర్షపాతం 29 మి.మీ. ఉండగా ఇప్పటి వరకు 39.1 మి.మీ. కురిసింది.



చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామంలో జెండాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, నాయకులు



గోస్పాడులో కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, తదితరులు



పాములపాడు మండలం బానకచర్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్న నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

పల్లెకు చేరి.. ప్రజల మేలు కోరి

- జిల్లాలో పండుగలా ప్రారంభమైన 'పల్లెకు పోదాం' కార్యక్రమం
- మొదటి రోజు 29 మండలాల్లోని 32 సచివాలయాల పరిధిలో నిర్వహణ
- నంద్యాల, పాణ్యం, నందికొట్కూరు, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో హాజరైన ఎమ్మెల్యేలు

పాలనలో విప్లవాత్మక మార్పులు.. అభివృద్ధిలో ఊహించని పరుగులు.. వరుసగా ఐదో ఏటా సంక్షేమ క్యాలెండర్ అమలు.. అన్నీ వెరసి ప్రగతి పథంలో పల్లెలు.. మెరుగుపడిన పేదల బతుకులు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాల్లో కనీవినీ ఎరుగని మార్పులు చోటు చేసుకుని భవిష్యత్‌కు బంగారు బాటలుపడ్డాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలకు జరిగిన మేలును చెబుతూ.. అమలైన సంక్షేమ పథకాల ప్రయోజనాలను వివరిస్తూ చేపట్టిన 'పల్లెకు పోదాం' కార్యక్రమం జిల్లాలో గురువారం పండగలా ప్రారంభమైంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇంటింటికీ వెళ్లి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శ్రీకారం చుట్టారు.

నంద్యాల(సిటీ): 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో భాగంగా గురువారం చేపట్టిన 'పల్లెకు పోదాం' కార్యక్రమానికి మొదటి రోజు ఊరూరా అపూర్వ స్పందన లభించింది. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధి, అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు శ్రీకారం చుట్టారు. మొదటి రోజు నంద్యాల జిల్లాలో 29 మండలాల్లోని 32 సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నంద్యాల, పాణ్యం, నందికొట్కూరు, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, తొగురు ఆర్థర్, గంగుల బిజేంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల వివరాల డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు.

➤ నంద్యాల నియోజకవర్గంలో మొదటి రోజు గోస్పాడులో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఐడీసీ డైరెక్టర్ ముక్కమల్ల ప్రహ్లాదరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వం ప్రత్యక్ష నగదు బదిలీ కింద 25 సంక్షేమ పథకాలు, పరోక్ష ప్రయోజనాల కింద 8 పథకాలు ప్రజలు లబ్ధి పొందుతున్నారని వివరించారు. 'నవరత్నాలు.. ఆంధ్రుల ప్రగతికి రథచక్రాలు' అన్న నినాదంతో ఏపీకి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని ఊరూరా నిర్వహిస్తామన్నారు.

➤ బనగానపల్లె పట్టణ సచివాలయ-1 పరిధిలోని పల్లెకు పోదాం కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, ఎంపీపీ మానస వీణ, జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. అనంతరం సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించిన వివరాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించడంతో పాటు వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు.



గడివేములలో సంక్షేమ కార్యక్రమాల వివరాలను డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

➤ శ్రీశైలం నియోజకవర్గంలో ఆత్మకూరు పట్టణ సచివాలయం-1 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియా మారూఫ్ మాట్లాడుతూ నవరత్న పథకాలతో పాటు సచివాలయ, వలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించారన్నారు. ఒక్క ఆత్మకూరు సచివాలయం-1లోనే రూ.24,30,28,452 ప్రజలకు అందిందని, కులం, మతం, రాజకీయం చూడకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయని చెప్పారు.

➤ డోన్ నియోజకవర్గంలోని చనుగొండ్ల గ్రామంలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. అనంతరం సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చేసేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే రైతులకు రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి విత్తనం నుంచి పంట అమ్మకం వరకు గ్రామ స్థాయిలోనే సేవలను అందుబాటులోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కు దక్కుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని మనందరం కలిసి మరొక సారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని సూచించారు.

➤ పాణ్యం నియోజకవర్గం మండల కేంద్రం గడివేముల సచివాలయ పరిధిలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాటు అందించిన పాలన, గతంలో చంద్రబాబు సాగించిన పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. అదే 2019 ఎన్నికల సమయంలో నవరత్నాలతో పాటు ప్రజా సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను వివరించి.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకూ వాటిని పూర్తి స్థాయిలో ఎలా అమలు చేశారో ప్రజలకు వివరించారు. చంద్రబాబు పాలనలో ప్రజలు ఏ అవసరం వచ్చినా జన్మభూమి కమిటీలను ప్రసన్నం చేసుకోవాల్సి వచ్చేదని, ఇప్పుడు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు కావడంతో ప్రజలకు ఆ పరిస్థితి లేదని చెప్పారు.

➤ నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం బానకచర్ల, నందికొట్కూరు ఏబీఎం పాలెంలోని 1వ సచివాలయాల పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. బానకచర్లలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తొగురు ఆర్థర్, నందికొట్కూరులో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాలుగున్నరేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాల గురించి ఏర్పాటు చేసిన డిస్‌ప్లే చేసిన చూపుతూ సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే ఆర్థర్ వివరించారు. గతంలో చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసి అధికారంలోకి రాగానే ప్రజలను ఏరకంగా మోసం చేశారో అందరికీ తెలిసిందేనన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టోలో 99 శాతం అమలు చేశారని గుర్తు చేశారు.

➤ ఆళ్లగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం చిన్నవంగళి గ్రామ సచివాలయ పరిధిలో 'పల్లెకు పోదాం' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ప్రారంభించారు. సచివాలయ పరిధిలో ఈ ప్రభుత్వ హయాంలో ప్రత్యక్ష నగదు బదిలీ, పరోక్ష ప్రయోజనాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల జగనన్న పాలనలో కులాలు, మతాలు, పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హత ఒక్కటే ప్రామాణికంగా మీకు మంచి జరిగితేనే మళ్లీ జగనన్నను ఆశీర్వదించాలన్నారు. చంద్రబాబు, పచ్చమీడియా ముఠా ప్రచారాలను నమ్మవద్దన్నారు.

పంటలు ఎండకుండా పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్

నంద్యాల(అర్బన్): రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా నీటి వనరుల లభ్యతను బట్టి నీరు ఇచ్చేందుకు వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ అధికారులు పకడ్బందీ ప్రణాళిక రూపొందించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ ఆదేశించారు. గురువారం విజయవాడ ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి రెవెన్యూ, రీసర్వే, ఎంపీఎఫ్సీ గోడౌన్లకు భూ కేటాయింపు, వ్యవసాయం, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్‌మెంట్, హౌసింగ్, ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణం, పీఆర్-ఆర్డీ ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామీ, స్వామిత్ర, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆయా అంశాలపై సీఎస్ సూచించిన సూచనలు, లక్ష్యాలను ఆయా శాఖల జిల్లా అధికారులకు కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా రబీ సీజన్‌లో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులను ఆర్‌బీకేల ద్వారా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో మూడో విడత 150 గ్రామాల్లో చేపట్టిన రీసర్వే పనులు ప్రభుత్వం నిర్దేశించిన గడువు డిసెంబర్ 31 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రీసర్వే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. జగనన్న లేఅవుట్‌ల కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పెండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణాల పనులను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీరాజ్, ఉపాధి హామీ పథకాల కింద చేపట్టిన నిర్మాణ పనులు కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి కావాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, పంచాయతీరాజ్ ఎస్ఈ రామ్మోహన్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవనోపాధి అవకాశాలు మెరుగు



చెరువులో చేప పిల్లలను వదులుతున్న దృశ్యం

ఆళ్లగడ్డ: మత్స్యకారుల జీవనోపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు ఏవీ రాఘవరెడ్డి అన్నారు. ఏపీఎం ఏటీపీ పథకం కింద ఉయ్యాలవాడ మండలం రూపనగుడి చెరువులో గురువారం 80 వేల చేప పిల్లలను (సీడ్)ను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోస్తా ప్రాంతాలకే పరిమితమైన ప్రత్యేక చేపలను ఫిష్ ఆంధ్ర డెలిషియన్ రెస్టారెంట్ ద్వారా ప్రభుత్వం అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందుకోసం అనేక రాయితీలను ఇస్తుందన్నారు. టూ, త్రీ, ఫోర్ వీలర్ వాహనాలతో పాటు ఫిష్ వెండింగ్ యూనిట్‌లకు ఎస్సీ, ఎస్టీలతో పాటు మహిళలకు 60 శాతం రాయితీని కల్పించిందన్నారు. కేసీసీ లోన్‌లు ఇప్పించడం జరుగుతోందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మత్స్య కారులకు సూచించారు. కార్యక్రమంలో ఎఫ్‌డీఓ సామన్న, వీఎఫ్ఏ నరసింహులు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, ఎంపీటీ గగ్గెర వెంకటేశ్వర్లు, మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు నరసింహులు పాల్గొన్నారు.

మల్లన్న చెంత సోలార్ వెలుగులు!

- సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు ఆమోదం
- 500 కేవీ సామర్థ్యంతో రెండు ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు



శ్రీశైల ఆలయం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం ఒక నెల విద్యుత్ బిల్లు సుమారు రూ.40 లక్షలు. అంటే సంవత్సరానికి రూ.4.80 కోట్లు. ఈ విద్యుత్ బిల్లు భారం తగ్గిస్తే, ఆ ఆదాయంతో భక్తుల సౌకర్యార్థం మరొక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టవచ్చునని ట్రస్ట్‌బోర్డు భావించింది. ఈ మేరకు విద్యుత్ బిల్లుల చెల్లింపుల వల్ల నష్టపోయే ఆదాయం దేవస్థానానికి చెందేలా సొంతంగా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని శ్రీశైలం దేవస్థానం నిర్ణయించింది. ఈ ప్రతిపాదనలను ట్రస్టుబోర్డు సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారు. అలాగే పరిపాలన అనుమతుల కోసం కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపారు. త్వరలోనే సోలార్‌ప్లాంట్ ఏర్పాటు దిశగా అడుగులు పడనున్నాయి. శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయం, వసతి విభాగాలు, అన్నదాన భవనం, క్యూకాంప్లెక్స్, పరిపాలన భవనం, దేవస్థాన స్టాఫ్‌క్వాటర్స్.. ఇలా పలు కార్యాలయాల్లో నిరంతరం విద్యుత్ వినియోగం ఉంటుంది. ఇందులో భాగంగా ప్రతి నెల దేవస్థానం విద్యుత్ బిల్లుల రూపంలో ఏపీఎస్‌పీడీసీఎల్‌కు సుమారు రూ.35 లక్షల నుంచి రూ.40 లక్షలు చెల్లించాల్సి వస్తోంది. అయితే ఇంత ఆదాయం విద్యుత్ బిల్లుల రూపంలో కోల్పోకుండా భక్తులకు ఉపయోగపడేలా చేయాలని ట్రస్ట్‌బోర్డు సభ్యులు భావించారు. ఈ మేరకు సోలార్ ప్లాంట్ నిర్మాణం చేపట్టేందుకు ఆలయ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సాధారణ రోజుల్లో దేవస్థానం 3 మెగావాట్ల విద్యుత్‌ను వినియోగిస్తుంది. అలాగే మహాశివరాత్రి, ఉగాది పర్వదినాల్లో 4 మెగావాట్ల సామర్థ్యాన్ని వినియోగిస్తుంది. ఈ క్రమంలో 7 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ట్రస్ట్‌బోర్డు భావించింది. అయితే విద్యుత్ శాఖ నియమ, నిబంధనల మేరకు 500 కేవీప్లాంట్‌కు మాత్రమే అనుమతులిస్తుంది. ఈ క్రమంలో దేవస్థానంలో 500 కేవీ సోలార్ ప్లాంట్‌లు రెండు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దేవస్థాన ఫిల్టర్‌బెడ్ సమీపంలో ఈ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని కూడా పరిశీలించారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సుమారు రూ.40 కోట్లు ఖర్చు అవుతుందని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆ ప్రతిపాదనల అనుమతి కోసం దేవదాయశాఖ కమిషనర్‌కు కూడా పంపారు.

విద్యుత్ బిల్లు తగ్గించి..

శ్రీశైల దేవస్థానం ప్రతి నెల విద్యుత్ బిల్లుల రూపంలో ట్రాన్స్‌కోకు సుమారు రూ.40 లక్షలు చెల్లిస్తోంది. అంటే ఒక ఏడాదికి రూ.4.80 కోట్లు కేవలం విద్యుత్ బిల్లుల రూపంలో చెల్లించాల్సి వస్తోంది. విద్యుత్ బిల్లుల రూపంలో ఎక్కువ ఆదాయం దేవస్థానం నష్టపోతుందని భావించి ట్రస్ట్‌బోర్డు సోలార్‌ప్లాంట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. తద్వారా ప్రతి నెల దేవస్థానానికి రూ.40 లక్షల ఆదాయం మిగినట్లవుతుంది. అలాగే దేవస్థానం పరిధిలో సుమారు 70 సత్రాలు ఉంటాయి. ఆయా సత్రాలు నెలకు విద్యుత్ బిల్లుల రూపంలో రూ.10 నుంచి రూ.15 లక్షలు చెల్లిస్తారు. దేవస్థానం సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే సత్రాలకు కూడా దేవస్థానం ప్లాంట్ నుంచి విద్యుత్ సరఫరా ఇచ్చి ఆ బిల్లును కూడా దేవస్థానం వసూలు చేస్తే ఇంకా ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది.

దేవస్థానం ఆదాయం పెంచేందుకు కృషి



భక్తులు, దాతల ద్వారా శ్రీశైల దేవస్థానానికి వచ్చే ఆదాయాన్ని మరింత పెంచేందుకు కృషి చేస్తున్నాం. ఏటా పెరుగుతున్న విద్యుత్ బిల్లుల భారం తగ్గించేందుకు ధర్మకర్తల మండలిలో చర్చించి సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం. సోలార్ ప్లాంట్ ఏర్పాటుతో దేవస్థానానికి మరింత మేలు జరుగుతుంది.

– రెడ్డివారి చక్రపాణిరెడ్డి, శ్రీశైల దేవస్థానం చైర్మన్

పురాతన వస్తువుల సేకరణపై శిక్షణ

శ్రీశైలంప్రాజెక్ట్: గిరిజనులకు చెందిన పురాతన వస్తువులు, డాక్యుమెంట్స్ సేకరణ నిమిత్తం నంద్యాల, ప్రకాశం, పల్నాడు జిల్లాలకు చెందిన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వెలుగు సిబ్బందికి సున్నిపెంటలో గురువారం శిక్షణ ఇచ్చారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలోని యూత్‌ట్రైనింగ్‌సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణా మిషన్ వారు విశాఖపట్నం జిల్లా చింతపల్లి మండలం తాజంగి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో నిర్మిస్తున్న ఈ మ్యూజియాల్లో గిరిజనుల పురాతన వస్తువులు వారి చరిత్రకు సంబంధించిన డాక్యుమెంట్లను ఏఏ పద్ధతుల్లో ఏఏ దృష్టిని కేంద్రీకరించి సేకరించాలో అనే అంశంపై శిక్షణ ఇచ్చారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న గిరిజన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వెలుగు సిబ్బంది ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో గూడేల్లోని చరిత్రను సేకరించడంతో పాటు పురాతన కాలంలో గిరిజనులు వాడిన, తయారు చేసిన పనిముట్లు, ఇతర వస్తువులు వంటిని వాటిపై దృష్టి సారించి సేకరించాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రవీంద్రారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో క్యూరేటర్ ప్రొఫెసర్ డాక్టర్ శంకరరావు, అసిస్టెంట్ క్యూరేటర్ భూషణ్, ఏపీఓ సురేష్, ఏపీడీ కేజీనాయక్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ పవన్‌కుమార్‌చారి తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువులకు హెల్త్‌కార్డులు

- జేడీ లావణ్య లక్ష్మి



తమ్మడపల్లెలో రికార్డులు పరిశీలిస్తున్న జేడీ లావణ్య లక్ష్మి

మహానంది: పాడి పశువులకు హెల్త్‌కార్డులు పంపిణీ చేస్తున్నామని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్, కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రత్యేకాధికారి డాక్టర్ ఎస్.లావణ్యలక్ష్మి అన్నారు. గురువారం ఆమె మహానందీశ్వరుడి దర్శనార్థం మహానందికి వచ్చారు. వీఎల్ఓ సులోచనతో కలిసి వచ్చిన ఆమె శ్రీ కామేశ్వరీదేవి, మహానందీశ్వరస్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం తమ్మడపల్లెలోని పశుఆరోగ్య ఉప కేంద్రం వద్ద రికార్డులు పరిశీలించి జేఎల్ఓ సులోచన, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ మేరకు లావణ్యలక్ష్మి మాట్లాడుతూ పాడిరైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గొర్రెలు, పొట్టేళ్లు, బర్రెలు, తదితర వాటి ఆరోగ్య వివరాలు కార్డుల్లో పొందుపరుస్తామన్నారు. డీవార్మింగ్, వ్యాక్సినేషన్ వివరాలు నమోదు చేస్తామన్నారు. పారుడు వ్యాధి టీకాల కార్యక్రమం పూర్తి స్థాయిలో జరగలేదని, వెంటనే పూర్తి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. రైతులకు రుణాలు, పాడి రైతులకు సబ్సిడీ పథకాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు.

క్లుప్తంగా

ఆరోగ్యశ్రీ కార్డు లేకపోయినా చికిత్స

కర్నూలు (హాస్పిటల్): జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల్లో స్పెషలిస్టు వైద్యులతో కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు రెఫర్ చేసిన రోగులకు ఆరోగ్యశ్రీ కార్డు లేకపోయినా ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స అందించాలని ఆ ట్రస్టు సీఈఓ హరీంద్ర ఆదేశించారు. గురువారం ఆయన మంగళగిరి నుంచి జిల్లా వైద్య అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కర్నూలు జిల్లాలో 2,812 మందిని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు పంపిస్తే కేవలం 107 మంది మాత్రమే వచ్చారన్నారు. ఇందులో ఐదుగురు ఇన్‌పేషెంట్లుగా ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు. మిగిలిన రోగులకు ఫోన్ చేసి ఆసుపత్రికి వచ్చేలా స్థానిక మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో చేరి చికిత్స పొందిన వారికి డిశ్చార్జి అయి వెళ్లేటప్పుడు మందులతో పాటు రవాణా చార్జీలు సైతం చెల్లించాలని చెప్పారు. సమావేశంలో ఏపీ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ వెంకటేష్, కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరంగారెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో పేదలకు సత్వర న్యాయం

● జిల్లా జడ్జి శ్రీనివాసరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి శ్రీనివాసరావు


పాల్గొన్న అధికారులు, న్యాయవాదులు

కర్నూలు(లీగల్): లోక్ అదాలత్ చట్టంతో పేదలకు సత్వర న్యాయం అందుతోందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఉదయం స్థానిక న్యాయ సేవా సదన్‌లో జాతీయ న్యాయ సేవా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి శ్రీనివాసరావు మాట్లాడారు. లోక్ అదాలత్ చట్టం 1995 నవంబర్ 9వ తేదీ నుంచి అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. కేవలం ఆర్థిక కారణంతో కొంతమందికి సరైన న్యాయం అందకుండా ఉండటాన్ని గమనించిన ఉన్నత న్యాయస్థానాలు డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ఏర్పాటు చేశాయని, దీంతో ఉచిత న్యాయ సహాయం లభిస్తోందన్నారు. జిల్లాలో గత ఏడాది నవంబర్ నుంచి జాతీయ లోక్ అదాలత్‌లలో వేలాది కేసులు పరిష్కారం చేసి కక్షిదారులకు సత్వర న్యాయం అందిస్తున్నామన్నారు. ఇందుకు జిల్లాలోని పోలీసు, రెవెన్యూ శాఖల సహాయ సహకారాలున్నాయన్నారు. గత మే నెలలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో రాష్ట్రస్థాయిలో ఉమ్మడి కర్నూలు జిల్లా 2వ స్థానంలో నిలిచిందన్నారు. అలాగే సెప్టెంబర్‌లో జరిగిన లోక్ అదాలత్‌లో మొదటి స్థానం సాధించినట్లు తెలిపారు. మార్చి నుంచి శాశ్వత లోక్ అదాలత్ ఏర్పాటు చేసి పది రకాల సేవలను ప్రజలకు ఎలాంటి ఖర్చు లేకుండా అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ పూర్తిగా రూపు మాపి చదువుకునే వయస్సు పిల్లలు పాఠశాలకు వెళ్లేలా వారి తల్లిదండ్రులను ఒప్పించినట్లు చెప్పారు. ఫ్యామిలీ కోర్టు జడ్జి జి.ప్రతిభా దేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.నాగభూషణం నాయుడు, శాశ్వత లోక్ అదాలత్ జడ్జి వెంకట హరిప్రసాద్‌లు మాట్లాడుతూ.. కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా తమ కేసులు పరిష్కారం చేసుకుని సమయం, డబ్బు ఆదా చేసుకోవాలన్నారు. ఏడాది కాలంగా చేపట్టిన లోక్ అదాలత్ కార్యక్రమ వివరాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీహెచ్‌వీ నాగశ్రీనివాసరావు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు జడ్జీలు సునిత, భూపాల్‌రెడ్డి, సబ్ జడ్జీలు మల్లేశ్వరి, దివాకర్, జూనియర్ సివిల్ జడ్జీలు బాబా ఫకృద్దీన్, పఠాన్ ఇమ్రాన్, జ్యోత్స్న దేవి, వందన, అదనపు ఎస్పీ టి.సర్కార్, పోలీసు అధికారులు, న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పారా లీగల్ వలంటీర్లు, ఐసీడీఎస్ అధికారులు, కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా పెద్దక్క



కర్నూలు కల్చరల్: జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా పెద్దక్క బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ వ్యక్తిగత కారణాలతో దీర్ఘకాలిక సెలవులో వెళ్లారు. దీంతో జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థలోనే డిప్యూటీ లైబ్రేరియన్‌గా విధులు నిర్వహిస్తున్న పెద్దక్కకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆమె కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

వాతావరణ మార్పులపై నేడు అవగాహన సదస్సు

కర్నూలు(అగ్రికల్చర్): బనగానపల్లి మండలంలోని యాగంటిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో వాతావరణ మార్పులపై శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి తెలిపారు. నంద్యాల, కర్నూలు జిల్లాలకు చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు, వాటర్‌షెడ్ ప్రాంతాల్లోని రైతులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

11న ఏపీజీఈఎఫ్, సచివాలయ ఉద్యోగుల సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న రఘుబాబు

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు నగరంలోని సి.క్యాంపులో ఉన్న టీజీవీ కళాక్షేత్రంలో ఈ నెల 11న ఏపీజీఈఎఫ్, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏపీజీఈఎఫ్ జిల్లా చైర్మన్ బి. రఘుబాబు చెప్పారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వసభ్య సమావేశానికి ఏపీజీఈఎఫ్ రాష్ట్ర చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అరవపాల్, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకమ్మరావు హాజరవుతారన్నారు. వీరితో పాటు విశిష్ట అతిథులుగా ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, హఫీజ్‌ఖాన్, డాక్టర్ సుధాకర్, నగర మేయర్ బీవై. రామయ్య పాల్గొంటారన్నారు. జిల్లాలోని ఉద్యోగులు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులందరూ ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఏపీజీఈఎఫ్ సిటి చైర్మన్ గోవిందు, జిల్లా నాయకులు భాస్కరరెడ్డి, ఎల్లా మద్దయ్య పాల్గొన్నారు.

అండర్-14 క్రికెట్ ఎంపిక పోటీలు ప్రారంభం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

నంద్యాల(న్యూటౌన్): నంద్యాల పట్టణంలోని ఎస్పీజీ క్రీడా మైదానంలో అండర్-14 క్రికెట్ ఎంపిక పోటీలను గురువారం సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా అధికారి రఘురామిరెడ్డి, ఎంఈఓ బ్రహ్మం, స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ శివకుమార్, ఎస్పీజీ ప్రధానోపాధ్యాయురాలు జీవలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులను ముందుగా పరిచయం చేసుకుంటూ అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ప్రతిభ చాటాలన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా క్రీడాకారులకు రవాణా ఖర్చులు, క్రీడా దుస్తులను కూడా ఇవ్వడం జరిగిందన్నారు. క్రీడాకారులు క్రికెట్ పోటీలు చక్కగా ఆడి జాతీయ జట్టుకు ఎంపిక కావాలన్నారు. ఆటలతో పాటు చదువులో కూడా ముందుండాలని, అప్పుడే ఏ రంగంలోనైనా రాణించగలరన్నారు. క్రీడల ద్వారా మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, తల్లిదండ్రులు గర్వ పడేలా తయారు కావాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎస్‌జీఎఫ్ సెక్రటరీ వివరించారు. కార్యక్రమంలో బత్తుల రవికుమార్, ప్రభాకర్, శేషులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దేవస్థానం,
శ్రీశైలం-518101, నంద్యాల జిల్లా

షార్ట్ సీల్డ్ టెండరు ప్రకటన

ఆర్.సి.నెం.ఐ 1/7105/2022 తేది: 03.11.2023

శ్రీశైలదేవస్థానము నిత్య అన్నప్రసాదము (అన్నపూర్ణభవనము)నకు 16x18 అంగుళాలు సైజుగల తాజా అరటి ఆకులు రోజుకు సుమారుగా 4000 నుండి 5000 వరకు అవసరమగు నాణ్యమైనవి తేది:01.12.2023 నుండి తేది:30.11.2024 వరకు సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.
1. షెడ్యూలు పొందుటకు చివరి తేది: 15.11.2023. మ.1.గంటలకు
2. టెండర్లు సమర్పించు తేది: 15.11.2023. మ.3.గంటలకు
3. టెండర్లు తెరచు తేది: 15.11.2023. మ.సా.5.గంటలకు
టెండరు ధరావత్తుగా రూ.10,000/-లు మరియు టెండరు షెడ్యూళ్ళు ఖరీదు రూ.150/- ఇతర వివరములు కావలసిన వారు ఫోన్ నెం.9492858745ను సంప్రదించి తెలుసుకొనగలరు.

శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో.. సం/- డి.పెద్దిరాజు, డిప్యూటీ కలెక్టర్ మరియు కార్యనిర్వహణాధికారి



కందిపంట దగ్ధం

కొత్తపల్లి: కోత కోసిన మొక్కజొన్న పంట వ్యర్థాలను దగ్ధం చేసేందుకు ఓ రైతు నిప్పు పెట్టడంతో పక్కనే ఉన్న కందిపంటకు వ్యాపించి పలువురు రైతులు నష్టపోయిన సంఘటన గురువారం చిన్నగుమ్మడాపురం సమీపంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతులు కురువ పెద్దన్న, కురువ చంద్రశేఖర్ గ్రామశివారుల్లో ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న పంటతోపాటు కందిపంటను కూడా సాగుచేసుకున్నారు. అయితే మొక్కజొన్న పంట కోత పూర్తయింది. వీరితోపాటు కొంత మంది రైతులు మొక్కజొన్న పంటలను సాగుచేసుకొని కోత కోసుకున్నారు. మొక్కజొన్న వ్యర్థాలను కాల్చేందుకు పక్క చేను రైతులు నిప్పుపెట్టారు. నిప్పుఅంటించిన సమయంలో అక్కడ ఎవ్వరూ లేకపోవడం, ఈదురు గాలులకు మంటలు చెలరేగి పెద్దన్నకు చెందిన 4 ఎకరాలు, చంద్రశేఖర్‌కు చెందిన 3.5 ఎకరాల్లో కంది పంట పూర్తిగా కాలి బూడిదయింది. వీరితో పాటు మరి కొంత మంది రైతుల పొలాల్లోని మినుము, కంది పంటలకు మంటలు వ్యాపించాయి. స్థానిక రైతులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.


మంటల్లో దగ్ధమైన కంది పంట

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, ఉద్యోగులు

కర్నూలు కల్చరల్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ వెల్లడించారు. గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేడుకల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడప గడపకు గ్రంథాలయం, జగనన్న స్వచ్ఛ గ్రంథాలయం కార్యక్రమాలతో 15 వేల మెంబర్‌షిప్ పెరిగిందన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు పాల్గొంటారన్నారు. 14న గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు, బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటుతో పాటు మాదక ద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠన ప్రాముఖ్యత, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకోవడం, 17న కవిసమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు, 18న పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, క్రీడా పోటీలు, 19న దిశ చట్టం, మహిళా సాధికారతపై చర్చ, 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం, జాతీయ గ్రంథలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఉంటాయన్నారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పెద్దక్క, అసిస్టెంట్ లైబ్రేరియన్లు వజ్రాల గోవిందరెడ్డి, ఎస్.ఎం. భాష, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు యువకుల దుర్మరణం


రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వెంకటకృష్ణ, సుదర్శన్ నాయుడు

కర్నూలు: మండల పరిధిలోని గార్గేయపురం చర్చి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు.. మిడుతూరు మండలం దేవనూరు గ్రామానికి చెందిన వెంకటకృష్ణ (34), మండ్ల సుదర్శన్ నాయుడు (21) బావ, బామ్మర్దులు. కూలీ పని చేస్తూ జీవనం సాగించేవారు. గురువారం స్వగ్రామం నుంచి కర్నూలుకు ద్విచక్ర వాహనంపై వస్తూ కర్నూలు మండలం గార్గేయపురం చర్చి వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. నాగలూటి నుంచి కల్లూరుకు బండల లోడ్‌తో వస్తున్న లారీ గార్గేయపురం చర్చి వద్ద ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొంది. ఇద్దరూ కింద పడటంతో లారీ వారిపై ఎక్కడంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఈ సందర్భంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలిసిన వెంటనే కర్నూలు అర్బన్ తాలూకా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. లారీ డ్రైవర్ బ్రాహ్మణకొట్కూరుకు చెందిన సయ్యద్ ఇమామ్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించి మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీరామ్ తెలిపారు.

కుక్క అడ్డు రావడంతో..

కల్లూరు: ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు రావడంతో అదుపు తప్పి ఇద్దరు యువకులు కింద పడ్డారు. వారిలో ఒకరు ఆస్పత్రిలో కోలుకోలేక మృతిచెందగా మరొకరు చికిత్స పొందుతున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. బస్తిపాడు గ్రామానికి చెందిన జాకీర్ హుసేన్(38) కర్నూలులో టైలర్ పని చేస్తూ జీవన సాగించేవాడు. ఎప్పటిలాగే బుధవారం సాయంత్రం విధులు ముగించుకుని బావమరిది మాసుంబాషాతో కలిసి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయలుదేరారు. పెద్దటేకూరు సర్వీసు రోడ్డు, 44వ జాతీయ రహదారి రోడ్డు కలిసే చోట ఫ్లైఓవర్ బ్రిడ్జి చివరలో కుక్క అడ్డురావడంతో తప్పించే క్రమంలో మోటార్ సైకిల్‌పై నుంచి ఇద్దరూ కిందపడ్డారు. ప్రమాదంలో జాకీర్ హుసేన్ తలకు బలమైన, మాసుంబాషాకు స్వల్ప గాయాలయ్యాయి. 108లో కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా రాత్రి 11 గంటల సమయంలో జాకీర్ హుసేన్ మృతి చెందాడు. గురువారం మృతుడి బామరిది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నల్లప్ప తెలిపారు.

జాతీయ రహదారిపై కంటైనర్ దగ్ధం



ప్యాపిలి: పట్టణ సమీపంలోని 44వ నంబర్ జాతీయ రహదారిపై గురువారం దుస్తుల లోడుతో వెళ్తున్న కంటైనర్ దగ్ధమైంది. బెంగళూరు నుంచి హైదరాబాదుకు వెళ్తున్న కంటైనర్ ప్యాపిలి వద్దకు రాగానే క్యాబిన్ ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ కంటైనర్‌ను రోడ్డు పక్కన నిలిపి కిందకు దిగాడు. స్థానికుల సమాచారంతో డోన్ అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. కాగా కంటైనర్‌లోని దుస్తులకు మంటలు వ్యాపించకపోవడంతో ఎక్కువ మొత్తంలో నష్టం జరగలేదు.

పారదర్శక ఓటింగ్ కోసమే మాక్ పోలింగ్

● కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన


ఈవీఎంను గోదాము నుంచి బయటకు వస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు(సెంట్రల్): పారదర్శక ఓటింగ్ కోసమే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మాక్ పోలింగ్ ప్రక్రియను చేపట్టినట్లు కర్నూలు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదాములో జరుగుతున్న మాక్ పోల్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాక్ పోలింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పక పాల్గొనాలన్నారు. వారే స్వయంగా ఓట్లు వేసి ఈవీఎంల పనితీరును పరిశీలించాలన్నారు. తాము వేసిన అభ్యర్థికే ఓటు పడుతుందో లేదో చూసుకోవాలని, చివరలో కౌంటింగ్ చేస్తే ఫలితం సక్రమంగా వస్తుందో లేదో చూసుకోవాలన్నారు. ఈ ప్రక్రియను సీసీ కెమెరాల నిఘాలో చేపట్టినట్లు చెప్పారు. ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు ఇచ్చిన వారు తప్పా ఇతరులకు అనుమతి ఉండబోదన్నారు.

మాక్ పోల్‌లో పాల్గొన్న మేయర్ బీవై రామయ్య

వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, కర్నూలు నగర మేయర్ బీవై రామయ్య మాక్ పోల్‌లో స్వయంగా పాల్గొని పరిశీలించారు. ఆయన వైఎస్‌ఆర్‌సీపీ ప్రతినిధిగా మాక్‌పోల్ పాల్గొని ఈవీఎంల పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ నోడల్ అధికారి, డీపీఓ నాగరాజునాయుడు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

గుండెపోటుతో ఆర్టీసీ డ్రైవర్ మృతి


కుమార్ (ఫైల్)

ఆళ్లగడ్డ: గుండెపోటుతో డ్యూటీలో ఉన్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ మృతి చెందిన ఘటన ఆళ్లగడ్డలో చోటు చేసుకుంది. సహచరులు తెలిపిన వివరాలు.. చాగలమర్రికి చెందిన రవికుమార్ (53) ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం ఉదయం ఆళ్లగడ్డ నుంచి పెద్దకంబలూరు రూట్‌కు వెళ్లి వచ్చి అనంతరం మధ్యాహ్నం ఆళ్లగడ్డ - జంగాళపల్లె రూట్‌కు వెళ్లేందుకు బస్సు ఎక్కి కొంచెం ముందుకు కదిలించాడు. అంతలో చాతిలో నొప్పిగా ఉందని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాడు. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తుండగానే గుండెల్లో విపరీతమైన నొప్పిగా ఉందని చెబుతూనే అక్కడే కుప్పకూలి ప్రాణాలొదిలాడు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ Regular/Distance/ Discontinued/ Failures/ Direct Final Year: 6 Months Only 10th, 12th, DIPLOMA, B.TECH, M.TECH, BA, B.COM, B.SC, MA, MCOM, MSC, BSW, BLIC, Anisthesia, BBA, BCA, BED, MPED, LLB, MLT, DMLT, OT, MPHW, MBA, MCA, AGBSC, PHD. Cell: 86861 72989 [L-798898]

ADMISSIONS

■ APOSS SSC & INTER (1Y) ADMISSIONS IN PROGRESS LAST DATE:12/11/23 CONT: SRI SAI HIGH SCHOOL Nr.SAI BABA TEMPLE KNL @791223882. [L-344]

■ మధ్యప్రదేశ్, హర్యానా, రాజస్థాన్‌లలో All UG/PG/ B.Tech/ M.Tech/ LLB/Ph.D/ B.Ed/ M.Ed/ B.Sc నర్సింగ్ కోర్సులలో అడ్మిషన్స్ జరుగుతున్నవి. సంప్ర: M.K. Reddy 9963543378 [H-788207]

DISTANCE EDUCATION

■ శ్రీ వెంకటేశ్వర అకాడమి ఏపీ ఓపెన్ స్కూల్ ద్వారా ఒకే సం॥లో 10th, ఇంటర్ (All Groups) కలవు. 100% పాస్ ANU, AU, SV యూనివర్శిటీల ద్వారా డిగ్రీ, పి.జి కోర్సులు కలవు. సి.క్యాంప్, కర్నూలు. 93915 01085 [L-798896]

REAL ESTATE

PLOT FOR SALE

■ ఓర్వకల్లు ఎయిర్ పోర్టు వెనుక శకునాల ఇండస్ట్రియల్ హబ్ దగ్గరలో సోలార్ పార్క్ ప్రక్కన, 30x40 (2.75 సెంట్లు) సెంటు 1.20 లక్షలు. ప్లాటు కేవలం 3.30 లక్షలు మాత్రమే. నితిక డెవలపర్స్, 98884 24222 ఏజెంట్లు కావలెను. [L-798901]

■ నెలసరి కంతులలో కర్నూలు-నంద్యాల రోడ్, తిప్పాయిపల్లె దగ్గర ఓపెన్ ప్లాటు కలవు. & ఓర్వకల్లు MRO ఆఫీస్ దగ్గర ఓపెన్ ప్లాట్లు కలవు. సం.ప్ర: 99638 00314 [L-781110]

LAND FOR SALE

■ ఓర్వకల్లు, ఇండస్ట్రియల్ హబ్ దగ్గర 1 ఎకరా పొలం అమ్మకానికి కలదు. ధర 15 లక్షలు మాత్రమే. సంప్రదించండి: 73965 49373. [L-798894]

SHOP'S/PLOT FOR SALE

■ Bangaru Pet MRB Trade Centre 6 shop's, first floor, Prakash Nagar 6 cents, Shareen Nagar 22 cents, for sale, 70935 62030 [L-798883]

SERVICES

■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్‌ను అందిస్తుంది. వ్యక్తిగత, విద్య, టేక్ఓవర్ అగ్రికల్చర్ ఏజెంట్ DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు ఖర్చులు. 9990752820. [T-202]

■ వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు, సిబిల్ అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు. డాల్ఫిన్ ఫైనాన్స్, రాజన్, సెల్: 8437924006. [W-1220945]

BUSINESS OFFER

■ Distribution Invitation Invest 1 Lakh and above Get up to 1 Lakh & above/Month Contact : for more info: 9398448456 [H-193271]

WANTED

■ న్యూ బ్రాంచ్ ఆఫీస్‌లో వర్క్ చేయుటకు రిటైర్డ్, నిరుద్యోగులు, గృహిణులు, స్టూడెంట్స్, ఫ్రెషర్స్, నిరుద్యోగులకు అవకాశం. Good Salary. 8639329402, 9154783491. [L-781114]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ స్కందాన్షి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ నంద్యాలలో పని చేయుటకు మార్కెటింగ్ జాబ్స్ కలవు. నంద్యాల వాసులకు మొదటి ప్రాధాన్యత. 97034 81989. [L-781113]

■ వశిష్ట అసోసియేట్ నందు 10th to INTER అభ్యర్థులు (స్త్రీ/పు) అర్జెంటుగా కావలెను. జీతం:18K+ONLINE are Aavilable. Cell: 87901 39024. [L-781115]

■ SSV బాయ్స్ హాస్టల్ నందు పని చేయుటకు కారు డ్రైవింగ్ అనుభవం కలిగిన సూపర్‌వైజర్ కావలెను. సంప్రదించండి: 63022 42825 [L-798897]

■ కర్నూలు జిల్లా కాల్వబుగ్గ దగ్గరలో గల పుట్టగొడుగుల ఫ్యాక్టరీ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు M/F కావలెను. జీతం 12000. అర్హత: 7to డిగ్రీ. రూమ్+భోజనం మరియు PF+ESI కలదు. సంప్ర: 96524 47856 [L-1162728]

■ Wanted Marketing Executives for Sri Sai Hanuma Homeo Clinic, Near State Bank of India, Central Plaza, KNL. 90594 39929, 91334 03073 [L-781111]

■ WANTED SALES CONSULTANT FOR KUN HYUNDAI CAR SHOW ROOM AUTO NAGAR KURNOOL & NANDYAL Also Contact:(SUBBU 9160114474 KURNOOL & ADONI) (RAFI:8886003134 NANDYAL) [L-798895]

■ GET SOCIO DIGITAL & BPO SERVICES NEED Telecallers. Timing: 9.30 AM to 5.30 PM, Qualification: No Need of any qualification Just Need Communication Skills. Cont: Sai Vasanth Complex, Birla Compound, KURNOOL. Cell: 88971 75595, 72074 40908 [L-781112]

■ Wanted Telecallers (F) D.S.A., Free lancers & Agents 80% Attractive Commission Structure. Cont: FINKIN CREDENTIAL SERVICES, U-Con Plaza, 3rd Floor, KNL. Cell: 87126 46443, 87126 46442 [L-781093]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ : 18K. Ph: 9640468899, 9640258899 [HA-813]

■ విజయవాడలో ఇంటి దగ్గరే ఉండి పేషెంట్లను చూసుకొనుటకు మెడికల్ అనుభవం ఉన్న M/F కేర్‌టేకర్ / నర్సులు కావలెను. రూమ్ + భోజనం + మంచి జీతం. ✆ 91608 35559, 78158 35561 [B-487]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయు వారు RMP & డాక్టర్స్ కావలెను. జీ : 15000-40000/-ఫ్రీ రూమ్+భోజనం. Hyd.7993583999 [HA-831]

■ రామకృష్ణ గ్రూపు, (AP No.1) VJA, HYD, శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ఇంటిపని, బేబీకేర్ కొరకు MF వర్కర్స్ కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5వేలు కమీషన్. AP & TS అంతటా వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 92814 52828, 6281208656 [B-1206467]

■ అద్భుత అవకాశం Hydలో గల ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫిక్స్డ్ సాలరీ +కమీషన్ +ఇన్సెంటివ్స్ + రూమ్ + భోజనం ఉచితం 10th, ఇంటర్, డిగ్రీ పాస్ ఫెయిల్ సంప్రదించండి. Ph: 7013191934. 7989371766 [H-193326]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
94909 94349
94412 10725

'పది' ఫీజు చెల్లింపునకు నేడే ఆఖరు

● గడువు దాటితే అపరాధ రుసుం
● ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలి

గోస్పాడు: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఫీజు చెల్లించేందుకు శుక్రవారం వరకే గడువు ఉంది. గడువు దాటితే అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంది. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధాయులు నవంబర్ 10వ తేదీలోగా నామినల్ రోల్స్ పూర్తి చేసిన తర్వాత స్కూల్ లాగిన్‌లోని లింక్ ద్వారా మాత్రమే పరీక్ష ఫీజు చెల్లించాలి. రూ.50 అపరాధ రుసుంతో నవంబర్ 16వరకు, రూ.200 రుసుంతో 22వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం ఉంది. నవంబర్ 23 నుంచి 30వతేదీ వరకు రూ.500 అపరాధ రుసుంతో పరీక్ష ఫీజును చెల్లించే వీలుంది. పైన పేర్కొన తేదీల్లో ఏవైనా సాధారణ సెలవు దినాలుంటే తర్వాత పనిదినం రోజున కూడా ఫీజు చెల్లించడానికి అనుమతిస్తారు. నంద్యాల జిల్లాలో ఈ ఏడాది 456 ప్రభుత్వ పాఠశాలల్లో 32,844 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. వీరితో పాటు ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులు కూడా వచ్చే ఏడాది పరీక్షలు రాయనున్నారు.

ఫీజులు ఇలా..

రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు కలిపి పరీక్ష ఫీజు రూ.125 చెల్లించాలి. ఫెయిలైన అభ్యర్థులు మూడు కన్నా తక్కువ సబ్జెకులకు రూ.110, మూడు కన్నా ఎక్కువ సబ్జెక్టులకు రూ.125, వృత్తి విద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థులు, ఎస్ఎస్‌సీ పరీక్ష ఫీజు రూ.125కు అదనంగా మరో రూ.60 చెల్లించాల్సి ఉంటుంది. తక్కువ వయస్సున్న విద్యార్థులు (అండర్ ఏజ్ స్టూడెంట్స్) ఫీజుగా రూ.300 చెల్లించాలి. చైల్డ్ విత్ స్పెషల్ నీడ్ విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. పూర్తి చేసిన దరఖాస్తులన్నీ ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేయాలి.

జాగ్రత్తలు పాటించాలి



ఆన్‌లైన్‌లో నామినల్ రోల్స్ సబ్మిట్ చేయాలి. సమయం తక్కువ ఉన్నందున పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పరీక్ష ఫీజు చెల్లింపు, నామినల్ రోల్స్ తయారీకి సన్నద్ధం కావాలి. హెచ్ఎంలు మాన్యువల్ నామినల్ రోల్స్ తయారీలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలి.
– సుధాకర్‌రెడ్డి, డీఈఓ, నంద్యాల